

ఎలక్షన్ కౌంటింగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ భవేశ్‌మిశ్రా

## స్ట్రాంగ్ రూమ్ వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలి

**భూపాలపల్లి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్‌మిశ్రా**

కృష్ణకాలనీ, అక్టోబర్ 6 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈవీఎంలు భద్ర పరిచే స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పోలీసులు భారీ బందో బస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్‌మిశ్రా అన్నారు. అంబేద్కర్ స్టేడియం ఆవరణలో ఏర్పాటు చేసిన భూపాలపల్లి నియోజకవర్గ ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్, ఎలక్షన్ కౌంటింగ్ కేంద్రాలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి కావడంతో వెంటనే స్ట్రాంగ్ రూమ్‌ల్లోకి ఈవీఎంలు, వీవీప్యాట్‌లు, కంట్రోల్ యూనిట్లను త్వరలో తరలించనున్నట్లు చెప్పారు. స్ట్రాంగ్ రూమ్ 24 గంటలు సీసీ పర్యవేక్షణలో ఉంటూ, కట్టుదిట్టమైన నిఘా నీడలో ఉండాలని సూచించారు. రెండో ర్యాండమైజేషన్ పూర్తి చేసిన అనంతరం పోలింగ్ కోసం ఎన్నికల సామగ్రిని తరలించడంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లపై సమీక్షించాలని ఎన్నికల రిజర్నింగ్ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో రమాదేవి, డీఎస్పీ రాములు, తహసీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు బంధును ఆపాలనడం దుర్మార్గం

- **అన్నదాతల నోరు కొట్టాలనే కేంద్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ లేఖ**
- **ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి**

మంగపేట, అక్టోబర్26 : రైతులకు అందాల్సిన యాసంగి రైతు బంధు పంట పెట్టుబడిని అడ్డుకునేందుకే కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాసిందని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. మండలంలోని మల్లూరులో గురువారం నిర్వహించిన బీఆర్ఎస్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం రోడ్లు, భవనాల కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు, మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణతో కలిసి సమావేశంలో పోచంపల్లి మాట్లాడారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రైతు బంధు, రైతు బీమా, దళిత బంధు, గృహలక్ష్మి వంటి బృహత్తర సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. అయితే ప్రజలకు సంక్షేమాలు అందడాన్ని కాంగ్రెస్ నేతలు తట్టుకోలేక ఓటమి భయంతో వాటిని ఎలాగైనా అడ్డుకోవాలని కుట్రలకు పాల్పడుతున్నారన్నారు. సంక్షేమ పథకాలు ఇవ్వాల ప్రవేశ పెట్టినవి కావని, పదేళ్లుగా రాష్ట్రంలో అమలవుతున్నాయన్నారు. ఎన్నికల కోడ్‌ను సాకుగా చూపి, వీటిని అడ్డుకొని పేదల నోరుకొట్టాలని కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నదని దుయ్యబట్టారు. కర్ణాటకలో ఐదు పథకాల హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇవ్వాల కరెంటు సరిగా ఇవ్వక పోతే అక్కడి రైతులు రేవంత్‌రెడ్డి నియోజకవర్గమైన కొడంగల్‌కు వచ్చి మాట తప్పిన కాంగ్రెస్ పాలనను ఎండగడుతున్న విషయాన్ని గుర్తు చేశారు. రైతులకు 24 గంటల కరెంటు అవసరం లేదు 3 గంటలు చాలు అన్న రేవంత్‌కు రైతు బాధలు తెలియవన్నారు. ఓటకు నోటు కేసులో దొరికిన రేవంత్ రైతులు, పేదల పాలిట దుర్మార్గుడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది యాసంగి పంట వేసే సమయమని, రైతు బంధు ఆపాలని చేసిన కాంగ్రెస్ ఫిర్యాదును పట్టించుకోవద్దని ఆయన ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు.

### బడే నాగజ్యోతి వైపే ములుగు ప్రజలు

ములుగు నియోజకవర్గ ప్రజలంతా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి వైపే చూస్తున్నారని ఎమ్మెల్సీ పోచంపల్లి అన్నారు. నాగజ్యోతి ఎమ్మెల్యే అయితేనే ఈప్రాంత ప్రజల కష్టాలు, సమస్యలను ఎప్పటికప్పుడు సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించడం సాధ్యమవుతుందనిప్రజలు భావిస్తున్నట్లు తెలిపారు. ఇన్నేళ్ల పాటు ప్రవేశపెట్టిన సంక్షేమాలు పొందిన ప్రజలంతా బీఆర్ఎస్‌కే ఓట్లు వేస్తారన్నారు. సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. సమావేశంలో రైతు సేవా సహకార సంఘ చైర్మన్ తోట రమేశ్, రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు శేషగిరిరావు, లలితమ్మ, వత్సవాయి శ్రీధరవర్మ, కాకులమర్రి ప్రదీప్ రావు, పొదెం కృష్ణప్రసాద్, వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, మల్లూరు ఆలయ చైర్మన్ ముకుందం, మండల మహిళా అధ్యక్షురాలు గోస్కుల లక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి రాజుయాదవ్, దేవస్థాన, పీఏసీఎస్ డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే చిమ్మచీకట్లే!

- **కర్ణాటక ప్రజలకు పట్టిన దుస్థితి మనకు వద్దు**
- **గ్యారెంటీలపై ప్రజలు ప్రశ్నించాలి**
- **ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**
- **శాయంపేట మండలంలో ఆత్మీయ సమావేశాలు**

శాయంపేట, అక్టోబర్ 26 : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేస్తే చిమ్మచీకట్లే మిగులుతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని నర్సింహులపల్లి, గట్లకానిపర్తి, సూరంపేట, మాందారిపేట, గోవిందాపూర్, జోగంపల్లి, పెద్దకోడెపాక, కొప్పుల, వసంతాపూర్,గంగిరేణిగూడెం, సూర్యనాయక్‌తండా, రాజుపల్లి, కాట్రపల్లి గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ ముఖ్య నేతలు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతితో కలిసి ఆయన సమావేశాల్లో పాల్గొన్నారు. మాందారిపేట, గోవిందాపూర్ గ్రామాల్లో ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్ నేతలు మూడు గంటలే కరెంటు ఇస్తామని చెప్తున్నారని, కానీ, దీంతో వరి పండుతదా ఆలోచించాలని ప్రజలనుకోరారు. కర్ణాటకలో మూడు గంటలే కరెంటు ఇస్తే ఓ రైతు పురుగుల మందు తాగాడని అక్కడి రైతులు తెలంగాణ రైతులను కోరుతూ కాంగ్రెస్‌కు ఓటెయ్యోద్దని చెబుతున్నారని, తమ పరిస్థితి మీకు రావద్దని కోరుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ మాట నమ్మి మోసపోయామని కేసీఆర్ నాయకత్వం శరణ్యమని చెప్తున్నారన్నారు. రైతుబంధు ఆపివేయాలని ఎన్నికల కమిషన్‌కు కాంగ్రెస్ ఫిర్యాదు చేసిందని రైతులకు మంచి చేస్తే కళ్లు కుడుతున్నాయని ఆరోపించారు. తెలంగాణలో అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్‌కు ఓటెయ్యాలన్నారు. గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్‌ను కర్ణాటకలో ఎందుకు అమలు చేయడం లేదో నిలదీయాలన్నారు. ఇరవై నాలుగు గంటల కరెంటు కావాలంటే బీఆర్ఎస్‌కు ఓటెయ్యాలన్నారు. రైతుబంధు, పింఛన్లు, రైతు బీమా ఇలా పథకాలన్ని మళ్లీ అమలు కావాలంటే కారు గుర్తుకు ఓటెయ్యాలని, వద్దంటే కాంగ్రెస్‌కు వేయాలన్నారు. ప్రజలకు ఇవన్ని చెప్పాలని కార్యకర్తలకు సూచించారు. బీఆర్ఎస్ ప్రకటించిన మ్యానిఫెస్టోను ప్రజలు ఆలోచించాలన్నారు. కేసీఆర్ మానస పుత్రిక రైతుబంధును రూ.16వేలకు పెంచుతామన్నారు. ప్రతి ఇంటికి ఐదు లక్షల బీమాను అందిస్తామని కేసీఆర్ ప్రకటించారన్నారు. చిన్న జిల్లాలతో అభివృద్ధిలో వేగం పెరిగిందన్నారు. బీసీ బంధు, దళితబంధు తో ప్రగతి కనిపిస్తుందన్నారు. కేసీఆర్ సీఎంగా ఉండాలంటే తనను ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించాలన్నారు. ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారితో కలిసి పనిచేస్తున్నామని, ప్రజలందరికీ భేదం లేకుండా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నర్సింహులపల్లి గ్రామానికి చెందిన బీజేపీ ఉపాధ్యక్షుడు పంజాల రమేశ్ బీఆర్ఎస్‌లో చేరారు.

## బీఆర్ఎస్‌కు జై కొట్టిన నర్సింహులపల్లి

**ఎమ్మెల్యే 'గండ్ర'కే ఓటేస్తామని ప్రమాణం**



కారు గుర్తుకే ఓటేస్తామని ప్రమాణం చేస్తున్న నర్సింహులపల్లి గ్రామస్తులు

మండలంలోని నర్సింహులపల్లి గ్రామస్తులు బీఆర్ఎస్‌కు జై కొట్టారు. అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామంలోని ఓట్లన్నీ భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డికే వేస్తామని గురువారం ప్రమాణం చేశారు. గ్రామంలో 340ఓట్లు ఉండగా సర్పంచ్ లక్ష్మి, ఉపసర్పంచ్ నాగరాజు, వార్డు సభ్యులు, గ్రామస్తులంతా ఎమ్మెల్యే గండ్ర, జడ్పీ చైర్‌పర్సన్ జ్యోతి సమక్షంలో గ్రామస్తులమంతా కారు గుర్తుకు ఓటేసి గండ్రను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన సీతక్క ముఖ్య అనుచరులు

ములుగురూరల్, అక్టోబర్ 26 : ఎమ్మెల్యే సీతక్క ముఖ్య అనుచరులు మంకిడి పూర్ణచందర్, ఇరుప విజయ, వాసం రమేశ్ గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ చేరిన వారు మాట్లాడుతూ రెండు పర్యాయాలు సీతక్క ఎమ్మెల్యేగా గెలిచి చేసిందని ఏమీలేదన్నారు. నాగజ్యోతి అభివృద్ధి చేస్తుందనే నమ్మకంతో బీఆర్ఎస్‌లో చేరినట్లు వివరించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్, నాయకులు వేములపల్లి భిక్షపతి, దొడ్డిపెల్లి రఘుపతి, ఆకుతోట చంద్రమౌళి, సానికొమ్ము రమేశ్‌రెడ్డి, వేల్పూరి సత్యనారాయణ, ఉయ్యాల భద్రయ్య తదితరులు ఉన్నారు.

### నర్సాపూర్ ఉప సర్పంచ్..

వెంకటాపూర్ : మండలంలోని నర్సాపూర్ గ్రామ ఉప సర్పంచ్ సాధు రాజు, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గణేశ్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు మల్క రమేశ్, గై అశోక్, కోళ్ల వెంకన్న, డోలి రమేశ్, మధు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **MULUGU Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **MARRI NARESH, S/O. LAXMAIAH,** Resident of H.No. 1-69, Katapuram, Tadvai, Mulugu Dist., by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 05 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

House with opan place bearing No. 1-69 to an extent of 710.98 Sq.Yards or 594.45 Sq.Mtrs., covered with plinth area of 443.00 Sq.feets of RCC in Sy.No. 153/2/ఈ & 153/1/ఈ situated at Katapuram Village, Tadvai Mandal and Mulugu District, within the limits of Grampanchayath Katapuram village and SRO Mulugu is bounded by: East: Open place of Donors, West: House of Marka Dhanamma, North: Open place of Marri Muttaiah, South: R&B Road.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **MULUGU Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **KOYYADA RAJAMANI, W/O. KARUNAKAR,** Resident of H.No. 5-83, Mulugu, Mulugu, Mulugu Dist. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 05 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

House with open place bearing No. 5-137 to an extent of 88.13 Sq.Yards or 73.67 Sq.Mtrs., covered with Ground Floor plinth area of 161 Sq.feets of ACC situated at Mulugu Village and Mandal Mulugu District, within the limits of Grampanchayath Mulugu Village and SRO Mulugu is bounded by: East: GP Road, West: GP Road, North: House of Kaki Rahul, South: House of Koyyada Srikanth.


Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★Urgent Requirement Female Tele-callers in Corporate Banking, Finance Sector, Salary+Incentives. Job Location Hanamkonda. Cell: 8886188690
NTW-5680

**HMDA అప్రూవ్డ్ ప్లాటు**



★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

**BUSINESS OFFER**

★రూ.4000/- పెట్టుబడితో వెజ్ - నాన్ వెజ్ పచ్చళ్ళు డోర్ టు డోర్ సేల్స్ చేయడం ద్వారా ప్రతి రోజు 1500/- ఆదాయం పొందవచ్చు & (స్టాక్ పాయింట్ కొరకు) జిల్లా డిస్ట్రిబ్యూటర్ కావలెను నెలకు 60 వేలు పిక్సిడ్ ఆదాయం, పెట్టుబడి 2 లక్షలు, సంప్ర : 9030585133.
KMM-00

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
| --- | --- |
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565